ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి

# ఆంధ్ర ప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 209 శుక్రవారం 22 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## రజకార్ చిత్ర నిర్మాతకు బెదిరింపు కాల్స్..

### - భద్రత కల్పించిన కేంద్ర హోంశాఖ..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 21:** నిజాం కాలంలో తెలంగాణలో జరిగిన దారుణాలు అన్నీ ఇన్నీ కావు. హైదరాబాద్ చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ప్రైవేట్ ఆర్మీనే రజకార్లు. స్టాండ్ స్టిల్ అగ్రిమెంట్ బూచీగా చూపిస్తూ.. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తుర్కిస్థాన్ పాలన చేశాడు. రజాకార్లకు సయ్యద్ ఖాసీమ్ రజ్వి నాయకత్వం వహించారు. నిజాం రాజుకు సైనికాధికారి అయిన ఖాసీం రజ్వీ తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో దురాగతాలు, హిందూ మహిళలపై అరాచకాలు కొనసాగించడంతో పాటు భారత ప్రభుత్వాన్నే ఎదిరించాడు. దీంతో అప్పటి హూం మంత్రి వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ స్టేట్ పై సైనిక చర్యలు తీసుకొని తెలంగాణ ప్రజలకు నిజాం పాల నుంచి విముక్తి కల్పిస్తారు. ఈ చరిత్రను కళ్లకు కట్టినట్లు 'రజాకార్' మూవీలో చూపించారు. తాజాగా ఈ చిత్రం నిర్మాతకు బెదిరింపు కాల్స్ రావడతంతో కేంద్ర హూంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే..భారత దేశానికి ఆగస్టు 15, 1947 న స్వాతంత్రం వచ్చింది. అప్పటి నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ స్టేట్ మాత్రం 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆధీనంలోనే ఉంది. కేంద్రాన్ని దిక్కరించి భారత దేశంలో ముస్లిం రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాడు. నిజాం సైనికాధికారి ఖాసీం రజ్వీకి అన్ని బాధ్యతలు అప్పగించాడు. కృరమైన స్వభావం కలిగిన ఖాసీం రజ్వీ తెలంగాణలో ఎన్నో అరాచకాలు, అకృత్యాలకు పాల్పపడి అందినంత దోచుకున్నాడు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వేళ ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు మూవీ మేకర్స్. రిలీజ్ అయిన అన్ని థియేటర్లలో పాజిటీవ్ టాక్ తెచ్చుకొని మంచి వసూళ్లు రాబడుతుంది. తాజాగా ఈ చిత్ర నిర్మాతకు అనూహ్య పరిణామం ఎదురైంది. నిర్మాత గూడూరు నారనాయణ రెడ్డికి దాదాపు 1100 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు కేంద్ర హూం శాఖకకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వెంటనే ఆయనకు 1o1 సీఆర్పీఎఫ్ జవాన్ లను భద్రత నిమిత్తం కేటాయించింది. రజాకార్ చిత్రానికి యాటా సత్యనారాయణ దర్శకత్వం వహించారు. ప్రముఖ యాంకర్ అనసూయ కీలక పాత్ర పోషించింది.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో.. సీఎం క్రేజీవాల్ అరెస్ట్..!

ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 21: డీల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.ఢిల్లీ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ అనంతరం ఈడీ కార్యాలయానికి తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అంతకు ముందు సెర్చ్ వారెంట్‌తో ఈడీ అధికారులు సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి చేరుకున్నారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఆయన సతీమణి, సిబ్బంది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడంతోపాటు పలు కీలకమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిణామాలపై ఆప్ లీగల్ టీం న్యాయ స్థానాలను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇకపోతే గురు వారం సాయంత్రం సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈడీ అధికారులు గురువారం సాయంత్రం సీఎం అరవింద్ కేజ్రవాల్ ఇంటికి వెళ్లారు. ఈడీ అధికారులు సెర్చ్ వారెంట్‌తో కేజ్రీవాల్ నివాసానికి వెళ్లి మరీ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈడీకి చెందిన ఒక బృందం తొలుత అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి వెళ్లారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో విచారణ నిమిత్తం ఈడీ ఆఫీస్‌కి తరలించేందుకు ఈడీ ప్రయత్నించింది. అయితే అందుకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ నిరాకరించారు. తన నివాసంలోనే విచరించాలని అందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విచారణకు తాను సహకరిస్తానని కానీ తాను మాత్రం ఈడీ ఆఫీసుకు రాను అని వెల్లడించారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ



అధికారులు అరెస్ట్ చేసేందుకు ఆయన ఇంటికి వెళ్లారనే ప్రచారం జరిగింది. దీంతో ఆప్ నేతలు, కార్యకర్తలు సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి చేరుకుని పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దీంతో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

### కేజ్రీవాల్ సెల్‌ఫోన్ స్వాధీనం

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా ఈడీ అధికారులు బృందం గురువారం సాయంత్రం అవింద్ కేజ్రీవాల్ ఇంటికి చేరుకుంది. సెర్చ్ వారంట్‌తో వచ్చిన ఈడీ అధికారులు ఇంట్లో సోదాలు నిర్వహించారు.ఈడీకి చెందిన మరో బృందం అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి చేరుకుంది. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం కేజ్రీవాల్, ఆయన సతీమణితోపాటు ఇంట్లోని సిబ్బంది వారి ఫోన్లను సైతం ఈడీ అధికారులు సీజ్ చేశారు. అంతేకాదు పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్టేట్మెంట్ రికార్డును చేశారు.

### ఆప్ నేతల ఆందోళన

ఇకపోతే ఈడీ విచారణ అనంతరం సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అర్ధరాత్రి వరకు సోదాల పేరుతో కాలయాపన చేసి అనంతరం ఈడీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కూడా ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇప్పటి వరకు తొలుత సోదాలు అనంతరం అరెస్ట్‌లు జరిగాయని ఇటీవలే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విషయంలోనూ ఇదే జరిగిందని ఆప్ నేతలు చెప్పుకొస్తున్నారు. ఇంతలోనే సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు ఈడీ ప్రకటించింది. దీంతో ఢిల్లీ మంత్రులు, ఆప్ నేతలు అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి చేరుకుని ఆందోళనలు చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఢిల్లీ నార్త్ జోన్ డీసీపీ కేజ్రీవాల్ ఇంటి వద్ద పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అంతేకాదు సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటి పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రులు, నాయకులు కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

## మళ్లీ అధికారంలోకి రాలేమని.. ముందే సర్దుకుంటున్నారా...?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 21:** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పెద్దలు సర్దుకుంటున్నారు. పెండింగ్ ఏమీ లేకుండా ఊడ్చేసుకుంటున్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్ల సంగతిని పక్కన పెట్టి తమ పార్టీ అగ్రనేతలకు..వారి బినామీలకు పెండింగ్ బిల్లులు ఏమైనా ఉంటే.. వేల కోట్లు చెల్లించేసుకుంటున్నారు. ఈ ఒక్క నెల ఆర్బీఐ దగ్గర ఓవర డ్రాఫ్ట్ తెచ్చి మరీ పెద్ద ఎత్తున చెల్లింపులు చేశారు. బడాబాబులకు రూ. ఏడు వేల కోట్లు చెల్లింపులు చేసినట్లుగా తెలుస్తోది. కోడ్ రాక ముందే పెద్ద చెల్లింపులు పూర్తి కాగా.. కోడ్ వచ్చిన తర్వాత కూడా ఆ ప్రక్రియ కొనసాగుతోంది.నిజానికి బటన్ నొక్కిన పథకాలకు అకౌంట్లలో డబ్బులు పడాల్సి ఉంది. ఆ డబ్బులన్నీ వినియోగిస్తే... పథకాలకు డబ్బులు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కానీ రెండు వారాల తర్వాత డబ్బులు పడతాయని చెప్పి.. ఇప్పుడు సొంత వారికి నిధులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం వస్తుందన్న నమ్మకం లేకపోవడంతో పార్టీ తరపున పని చేసేవారు కూడా తమకు రావాల్సిన డబ్బులన్నీ ఇప్పుడే ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఎలాగూ విడుదల చేసే ప్రతి బిల్లులోనూ కమిషన్లు తీసుకుంటారు. దీంతో ఎన్నికల ఖర్చు మిగిలిపోతుదంని అనుకుంటున్నారు.బిల్లులే కాదు.. కొన్ని విషయాల్లో తాము చట్టపరంగా ఇరుక్కోకుండా ఉండటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వాలంటీర్ల పేరుతో ఏటా రూ. అరవై కోట్ల కట్టబెట్టిన ఎఫ్ ఏ ఓ అనే సంస్థకు కాంట్రాక్ట్ ను ఈ ఏడాది పొడిగించలేదు. పూర్తి స్థాయిలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు చేసిన సమాచార సేకరణను ఈ కంపెనీనే క్యాప్చర్ చేసేది. వాలంటీర్లకు పని నిర్ణయించేది ఈ కంపెనీనే. ఈ కంపెనీ కాంట్రాక్ట్ పొడిగించలేదు. కానీ.. పని మాత్రం చేస్తున్నారు. అలాగే విద్యా కానుక లాంటి కాంట్రాక్టులను కూడా ఇచ్చేస్తున్నారు. ఇక భూములు కావాల్సిన వాళ్లు ఇప్పటికే దరఖాస్తులు పెట్టుకున్నారు. వాటిని సీక్రెట్ గా పరిష్కరించేస్తున్నారు.వైసీపీ నేతల తీరు చూస్తే... దొరికినంత దండుకుని వెళ్లిపోదామన్నట్లుగా ఉందని సచివాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్క వ్యవస్థా సక్రమంగా పనులు చేయలేదు. ఆర్థిక నిర్వహణ అత్యంత ఘోరం.. వచ్చినవి..తెచ్చినవి నిధులన్నీ లెక్కాపత్రం లేకుండా ఇష్టారాజ్యంగా ఖర్చు పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ లెక్కలతో ఎంత మంది బలవుతారో కానీ.. ఇప్పటికే.. వీలైనంతగా ఊడ్చుకుని సర్దుకుపోవడం బెటరనుకుంటున్నట్లుగా పనులు జరుగుతున్నాయి.

## ఏపీ డీఎస్సీ 2024 ప్రక్రియను నిలిపివేయలేం.. హైకోర్టు..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన డీఎస్సీ పోస్టుల నోటిఫికేషన్ వివాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికే ఒకసారి డీఎస్సీ పరీక్షను వాయిదా పడింది కూడా.అయితే వచ్చే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మరోమారు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చేపట్టిన డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. వీరి పిటీషన్లను విచారించిన న్యాయస్థానం డీఎస్సీ ప్రక్రియను నిలుపుదల చేసేందుకు నిరాకరించింది.డీఎస్సీ విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని, ఉపాధ్యాయుల నియామకం అనేది పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయమని కోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వ్యాఖ్యానించింది. ఇప్పటికిప్పుడు హడావుడిగా పిటిషన్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరితే ఎలా అంటూ పిటిషనర్‌ను కోర్టు ప్రశ్నించింది.ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవోలను ఇప్పుడు సవాలు చేయడం ఏంటని సందేహం వ్యక్తం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు కావాలంటే ముందే కోర్టుకొచ్చి ఉండాల్సి ఉందని అభిప్రాయపడింది. ఉపాద్యాయ పోస్టుల భర్తీ, వారి అర్హతలు వంటి తదితర విషయాలకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను మే 1కి వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఈసారి అమర్నాథ్ యాత్ర 45 రోజులే..!



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 21:** అమర్‌నాథ్ యాత్రికులకు శుభవార్త. ప్రబుత్వం తాజాగా అమర్‌నాథ్ యాత్ర టైమ్ టేబుల్‌ను విడుదల చేసింది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఈసారి భక్తులు సహజసిద్ధ మంచు శివలింగాన్ని 45 రోజులు మాత్రమే దర్శనం చేసుకోగలుగుతారు. అమర్‌నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 15 నుండి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు ప్రభుత్వం పలు షరతులు విధించింది. యాత్ర చేయబోయే ప్రతివారూ శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి. వారు మెడికల్ సర్టిఫికేట్ తీసుకోవడంతో పాటు పలు మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది.పలు భద్రాతా ఏర్పాట్లు చేసిన తరువాతనే ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్ర టైమ్ టేబుల్‌ను విడుదల చేసింది 2024 అమర్‌నాథ్ యాత్ర ఆషాఢ మాసంలోని కృష్ణ పక్ష అష్టమి తిథి నాడు ప్రారంభం కానుంది. అంటే జూన్ 29వ తేదీ అష్టమి తిథి మధ్యాహ్నం 02:19 గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర ఆగస్టు 19తో ముగియనుంది. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వెళుతుంటారు.

## సుప్రీంకోర్టుకు క్షమాపణ చెప్పిన పతంజలి సంస్థ..!



# ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన పొందండి

**- మాస్టర్ ట్రైనర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 21:** పోలింగ్ రోజు ఈవీఎంల పనితీరుపై సమస్యలు తలెత్తకుండా సంపూర్ణ శిక్షణ పొంది పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని జిల్లా స్థాయి మాస్టర్లను మాస్టర్ ట్రైనర్లను జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఈవీఎంల పనితీరుపై జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో ఎ. పద్మజ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వి వి ఫ్యాట్ ల పనితీరుపై సంపూర్ణ శిక్షణ పొందాలని జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. ఈవీఎం మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి ఏ చిన్న సందేహం వున్నా... అడిగి తెలుసుకుని నియోజకవర్గ స్థాయిలో పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంలలో తరచూ వచ్చే తప్పిదాలపై పూర్తిస్థాయి దృష్టి సారించి ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకుని శిక్షణ నిచ్చేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఈవీఎంల పనితీరుపై అవగా హన లేకపోవడం వల్లే 50 శాతం సమస్యలు వస్తాయన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలన్నారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకొని జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను మొదటి రాండమైజేషన్ పద్ధతిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు, రెండవ రాండమైజేషన్ పద్ధతిలో పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తామని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ రోజున ఈవీఎంల పనితీరుపై సెక్టోరల్ అధికారులు, పోలింగ్ అధికారులకు సరైన అవగాహన లేకపోతే సమస్యలు వస్తాయని స్పష్టం చేశారు. ఈవీఎంల పనితీరుపై వున్న ఫోబియోను విడనాడి అవగాహన పెంపొందించుకొని పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలన్నారు. ఈవీఎం లోని విభాగాలు పనితీరును స్పష్టంగా తెలుసుకోవాలన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు ఈవీఎంల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించడంతోపాటు శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరి చేత ఆపరేట్ చేయించి శిక్షణను ఇచ్చారు.

# నారా భువనేశ్వరిని కలిసిన కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 21:** ఇటీవల 'నిజం గెలవాలి' కార్యక్రమానికి వెళ్తున్న చంద్రబాబు భార్యను కలిసిన కానిస్టేబుల్ సాకిరి రాజశేఖర్ ఫిర్యాదులు అందడంలో సస్పెండ్ చేస్తున్నట్టు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ నిర్ణయం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని అధికారులు, సిబ్బందిని హెచ్చరించిన ఎస్పీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు భార్య నారా భువనేశ్వరిని కలిసిన సాకిరి రాజశేఖర్ అనే కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆదేశాలు జారీ చేశారు. పలు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టిన అనంతరం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ హెచ్చరించారు. వ్యక్తిగత అభిప్రాయాలను బహిర్గతపరచడం, రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందని, చట్టప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కృష్ణకాంత్ పటేల్ హెచ్చరించారు. కాగా ఇటీవల అన్నమయ్య జిల్లాలో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతి జిల్లా భాకరాపేట మీదుగా నారా భువనేశ్వరి వెళ్తుండగా సాకిరి రాజశేఖర్ కలిశారని తేలింది. తిరుపతి దిశ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న అతడు నిబంధనలను అతిక్రమించారని నిర్ధారణ అయ్యింది.

# జూలపల్లి గ్రామం నుండి వైసిపి పార్టీని వీడి టీడీపీలోకి భారీ వలసలు

**- టీడీపీ నంద్యాల నియోజకవర్గం అభ్యర్థి ఎం ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డిల నాయకత్వంలో వైసిపి పార్టీ వీడి టీడీపీలో చేరిక**



**ఆంధ్ర ప్రగతి/గోస్పాడు మార్చి 21:** జూలపల్లి గ్రామం పార్థసారథి రెడ్డి, అనుచరులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరికగోస్పాడు మండలం శ్రీనివాస్ రెడ్డి గారి నాయకత్వంలో జనసేన యూత్ మరియు వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో పెద్ద సంఖ్యలో చేరారు. నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఖలీల్ టాకీస్ నందు వైసిపి పార్టీని వీడి వారి అరాచక పాలనకు అంతం పలకాలని తెలుగుదేశం పార్టీలోకి భారీ సంఖ్యలో జూలపల్లి గ్రామం నుండి గోస్పాడు మండలం నుండి వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో సుమారు 500 మంది చేరారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా సుపరిపాలనను అందించే తెలుగుదేశం పార్టీ నేతలను ఎన్నుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో జరగబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా స్వచ్ఛంగా జరగాలంటే రాజకీయ ప్రచారం చేస్తున్న అధికార పార్టీ ప్రచార కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న వాలంటీర్లను జిల్లా అధికారులు వెంటనే తొలగించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ.. మన నంద్యాల రాజకీయాలలో అజాతశత్రువు మాజీ మంత్రివర్యులు సుదీర్ఘ రాజకీయ అనుభవము కలిగినటువంటి నాయకుడు మన ప్రియతమ నేత ఎన్ఎండి ఫరూక్ గారిని అత్యధిక మెజార్టీతో మనమందరం కృషిచేసి గెలిపించాలని ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు వైసీపీ అరాచక పాలనకు అంతం పలకాలని కార్యకర్తలను కోరారు. జూపల్లి పార్థ సారథి రెడ్డి గోస్పాడు మండలం శ్రీనివాస్ రెడ్డి, గోస్పాడు జనసేన యువ నాయకులు, తేలపురితులసీశ్వర్ రెడ్డి, మరియు టిటిఆర్ అసోసియేట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్పసంఖ్యాక, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తాం: మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** ఎస్బిఐ కాలనీ నుండి 50 కుటుంబాలు టీడపీని వీడి వైసీపీలో చేరిక నంద్యాల పట్టణంలో అల్పసంఖ్యాక, ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు శిల్పా కుటుంబం అండగా నిలుస్తుందని, ఎటువంటి అవసరాలు వచ్చినా మీకు ఎల్లవేలలా సహకారం అందిస్తామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన 50 రజకసామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈనెల 28వ తేది నంద్యాల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అల్పసంఖ్యాక, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్సీపీ అండగా నిలిచిందని, అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన, నంద్యాలలో శిల్పా రవిరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన రజక సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్సీపీ మరియు శిల్పా కుటుంబంలో చేరడం సంతోషంగా ఉందన్నారు. శిల్పా కుటుంబం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈనెల నంద్యాలలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. భవిషత్తులో జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు వెంకటరమణ, ఎల్లయ్య, వెంకటరాముడు, సుబ్బరాయుడు, రాముడు, నాగరాజు, వెంకటేశ్వర్లు, రంగన్న, శ్రీనివాసులు, వెంకటరమణ, చిట్టిబాబు, దిబ్బన్న, వీరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు క్షమాపణ చెప్పిన పతంజలి సంస్థ..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 21:** వినియోగదారులను తప్పుడు ప్రకటనలతో తప్పుదోవ పట్టించే కేసులో సుప్రీంకోర్టుకు పతంజలి సంస్థ క్షమాపణలు చెప్పింది. తాము ఇచ్చిన ధిక్కార నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో రెండు రోజు క్రితం పతంజలిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. యోగా గురు బాబా రాందేవ్, పతంజలి సంస్థ ఎండీ బాలకృష్ణలు తమ ముందు హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మీ మీద చర్యలను ఎందుకు ప్రారంభించకూడదో చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో సర్వోన్నత న్యాయస్థానానికి పతంజలి క్షమాపణలు చెప్పింది. పతంజలి ఆయుర్వేద సంస్థ ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తోందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గత ఏడాది నవంబర్ లో పతంజలిని మందలించింది. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. తమ ఆదేశాలను పాటించకపోతే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఇకపై అలాంటి ఉల్లంఘనలు జరగవని సుప్రీంకోర్టుకు పతంజలి తెలిపింది. అయినప్పటికీ, ప్రకటనలు వస్తుండటంతో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, పతంజలి సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. న్యాయ వ్యవస్థ పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని అఫిడవిట్ లో పతంజలి ఎండీ బాలకృష్ణ తెలిపారు. భవిష్యత్తులో అలాంటి ప్రకటనలు రాకుండా చూసుకుంటామని చెప్పారు. తమ ఉత్పత్తుల ద్వారా ప్రజలు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు.

## పప్పు రామాచార్యులు 52వ వర్ధంతి



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు మార్చి 21:** కర్నూలు పట్టణంలోని బిర్లా కాంపౌండ్ లో రాయలసీమ విద్యార్థి సమైక్య కార్యాలయంలో రాయలసీమ ఉద్యమకారులు ఆధ్వర్యంలో గురువారం పప్పూరి రామాచార్యులు 52వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సీమకృష్ణ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం సృష్టికర్త, శ్రీ సాధన పత్రిక వ్యవస్థాపకులు కీర్తిశేషులు పప్పూరి రామాచార్యులు రాయలసీమకు ఎనలేని కృషి చేశారని అన్నారు. 1926 ఆగస్టు 14న శ్రీ సాధన పత్రిక స్థాపించారు. 1928 నంద్యాలలో జరిగిన దత్తత మండలాలు సభలో ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకులు చిలుకూరి నారాయణరావు ఆ సభలో దత్తత మండలాలు పిలవబడుతున్న ప్రాంతానికి రాయలసీమగా నామకరణం చేశారు. రాయలసీమ పదాన్ని విస్తృతంగా శ్రీ సాధన పత్రిక ట్యాగ్లైన్ గా వాయిస్ ఆఫ్ ది రాయలసీమగా మార్చుకొని ఆ పేరును రాయలసీమ వ్యాప్తంగా ప్రచారం చేశారు. అదేవిధంగా శ్రీ బాఘ్ ఒప్పందం ఏర్పడడానికి ప్రధాన కారకులు అయ్యారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతూ వదరబోతు అనే కరపత్రాలు రాస్తూ విద్యార్థులలో చైతన్యపరిచే వారిని అన్నారు. అదేవిధంగా రాయలసీమకు ఎనలేని కృషి చేసిన పప్పు రామాచార్యులు జయంతి వర్ధంతి సభలను ప్రభుత్వమే నిర్వహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూషణ్,గణేష్ ఉదయ్, షేక్షా, దస్తగిరి పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో ఎంఎల్ఏ శిల్పా రవి రెడ్డి





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని 14 ప్రాంతాలలోని ఉస్మాన్ ఇ గని, బషీరున్నీసా, ముజామిల్, అబ్దుల్ అజీజ్, బిస్మిల్లా, ఆదామ్ షఫీఉల్లా, హుద, అంటికోట మస్జిద్, దై హాలీమ, కుబ్ర, అక్సా, నూరాణి, ఇనముల్ హసన్, అబూబకర్ మసీద్ ల యందు గురువారం ముస్లిం సోదరులతో, పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా అందరికి మంచి చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం మసీద్ పెద్దలు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బిఎస్ఎఫ్ సిబ్బందికి వైద్యుడి మందుల సహాయం

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** పట్టణంలోని కోట వీధిలో నివశిస్తున్న డాక్టర్ సుబ్బారావు నంద్యాలకు విచ్చేసిన బిఎస్ఎఫ్ పోలీస్ సిబ్బందికి దాదాపు రూ.20వేలు విలువ చేసే మందులను ఉచితంగా అందించారు. గురువారం పట్టణంలోని వన్టౌన్ ఎస్ఐ పుల్లయ్య మందుల అవసరాన్ని వైద్యుడి దృష్టికి తీసుకుని వెళ్లగా స్పందించిన ఆయన ఉచితంగా మందులను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఉత్తర భారతదేశం నుంచి ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా నంద్యాలకు వచ్చిన బిఎస్ఎఫ్ జవాన్లకు మనము ఎంతో రుణపడి ఉంటామన్నారు. వారిని గౌరవంగా చూసుకోవడం మన బాధ్యత అని వారికి ఎటువంటి అవసరం వచ్చినా డాక్టర్ తాను వారికి సేవలు అందిస్తానని అన్నారు. ఎస్ఐ పుల్లయ్య మాట్లాడుతూ డాక్టర్ సుబ్బారావు మందులను అందించడం అభినందనీయమని, సుదూర ప్రాంతాల నుంచి వృత్తిరీత్యా ఇక్కడకు వచ్చిన వారికి నంద్యాల ప్రజలు అండగా ఉంటారని నిరూపించారన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్ఎఫ్ కమాండెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- నల్లమల అడవి ప్రాంతంలోని వన్య ప్రాణులకు పండ్లు, నీటి సౌకర్యం ఏర్పాటు - మానవత్వం చాటుకున్న విశ్రాంత ఏఎస్ఐ వెంకటేశ్వర్లు**





**ఆంధ్ర ప్రగతి/మహానంది, మార్చి 21:** నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవిలోని ఘాట్ రోడ్డులో సంచరించే మూగజీవులైన కోతులు ఉడతలు ఇతర జీవుల ఆకలి దప్పులకు చలించిన నంద్యాల చెందిన విశ్రాంత ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తన మిత్రులతో కలిసి రోడ్డు వెంట ఉన్న తొట్లల్లో నీరు పోసి దప్పిక తీర్చారు. అలాగే అరటి తో పాటు ఇతర పండ్లను వాటికి అందించి ఆకలి తీర్చారు. ఆయన మాట్లాడుతూ...వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,ఈ వేసవికాలంలో ప్రతి ఒక్కరూ మూగజీవుల పట్ల మానవత్వంతో స్పందించి, ఆకలి దప్పులను తీర్చాలని, వాటికి ఎలాంటి ప్రాణహాని కలుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లె గ్రామస్తులు జిల్లా శ్రీనివాసులు, చిన్నారులు జ్యోతి స్వరూప్, దేవేంద్ర, పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో నారా దేవాన్ష్ పుట్టినరోజు



**ఆంధ్ర ప్రగతి/తిరుమల మార్చి 21:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటిలో జరిగే ఏ శుభకార్యమైనా ఇలవేల్పు వెంకన్న వద్ద నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబం...దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలను తిరుమలలో జరుపుకుంటోంది. గురువారం దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, ఇతర కుటుంబ సభ్యులు తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రానికి అన్నదానం నిమిత్తం రూ.38 లక్షల విరాళాన్ని అందించారు. గురువారం ఉదయం అన్న వితరణ అనంతరం భక్తులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అన్నప్రసాద వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను వాకబు చేశారు. ఏటా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా తిరుమల సన్నిదిలో ఒక్కరోజు అన్నవితరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది.

# 20 సంవత్సరాల శిల్పా కుటుంబ పాలన నుండి ప్రజలకు త్వరలో విముక్తి

**- శిల్ప కుటుంబాన్ని చీ కొడుతున్న నంద్యాల ప్రజలు**
**- వైసీపీకి షాక్.. ఇచ్చిన ఆర్యవైశ్యులు - ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా... - నంద్యాలలో వైసీపీ ఖాళీ**
**- -కూటమి గెలుపు ఖాయం. -మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**











**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 21:** తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీకి చెందిన తిరువీధి ప్రసాద్ తిరువీధి మణికంఠ మరియు వారి కుటుంబ సభ్యులతో 4 ,11 వార్డుకు చెందిన 300 మంది వైసిపి నాయకులతో టిడిపిలో చేరారు. వారికి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏ వి ఆర్ ప్రసాద్ , నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ టిడిపి కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాలలో వైసీపీ ఖాళీ అవడం ఖాయమని, టిడిపి నిండుకుండలా కళకళలాడుతుందన్నారు. శిల్ప కుటుంబాన్ని నమ్మి మోసపోయిన వారే శిల్ప కుటుంబాన్ని కొండ సుంకేసుల కు పంపుతారని, నంద్యాలలో ఆర్యవైశ్య కుటుంబాలు కోట్లు విలువ చేసే స్థలాలు ఉన్నాయని ఎన్నో స్థలాలను వారు స్వచ్ఛందంగా స్కూళ్లకు , కాలేజీలకు , హాస్పటల్లకు ఇచ్చారని కానీ శిల్ప కుటుంబం ఒక సెంటైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు...? శిల్ప సహకార తో ఆర్యవైశ్యుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారని, అలాగే మున్సిపల్ ఎన్నికలలో ఒక ఆర్యవైశ్యుడు నిలబడితే వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. తిరువీధి కుటుంబ సభ్యులు 20 సంవత్సరాలుగా శిల్ప కుటుంబాన్ని నమ్ముకొని ఉంటే వారికి మొండి చేయి ఎందుకు చూపించారన్నారు. కాబట్టి నంద్యాల ప్రజలు, ఆర్యవైశ్యులు అందరూ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకొని, నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నంద్యాలను అభివృద్ధి చేయడంలో ముందుంటా అన్నారు. కౌన్సిలర్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు చింతల సుబ్బరాయుడు, హనీఫ్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , జనసేన నాయకులు విశ్వనాథ్ మరియు నంద్యాల మండల నాయకులు నంద్యాల వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోస్పాడు వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

**- జగన్ ప్రభుత్వాన్ని చీ కొడుతున్న ప్రజలు**
**- గోస్పాడులో వార్ వన్ సైడ్.. -మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**








**ఆంధ్ర ప్రగతి/గోస్పాడు మార్చి 21:** నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో వైసీపీ నాయకులు చలమకూరి శ్రీనివాస్ రెడ్డి (జున్ను శీను) ఆధ్వర్యంలో 500 మంది మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎన్ఎండి ఫరూక్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారని, ప్రజలకు మంచి చేస్తానని నవరత్నా పథకాలు ప్రవేశపెట్టి ఏ ఒక రత్నం కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలకు మొండిచేయి చూపించిన ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వం అన్నారు. రోజురోజుకీ ప్రజలపై అరాచకాలు దౌర్జన్యాలు ఎక్కువైపోతున్నాయని క్రైమ్ రేట్ చాలా పెరిగిందన్నారు. ప్రజలను వీటన్నిటినీ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకుని నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఈ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , వీర సింహారెడ్డి , మిద్దె ఉసేని , వంటల గల భాస్కర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి ఉసేని , సర్పంచ్ బాలన్న , గోస్పాడు విశ్వనాథ్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ , ఫారుక్ హుస్సేన్, చింతల సుబ్బరాయుడు, యాలూరు వెంకట్ రెడ్డి మరియు గోస్పాడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ విజయానికి అందరం బాధ్యతాయుతంగా పనిచేద్దాం

**- మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి ప్రతి ఒక్కరం బాధ్యతాయుతంగా పనిచేద్దామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన యువత పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు దాల్మిల్ అమీర్, సాయిరాం రెడ్డి,దాదా,కత్తి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీ నుండి దాదాపు 100 మంది యువకులు వైసీపీలో చేరడం జరిగింది. యువత తమ శక్తి సామర్థ్యాలను పార్టీ భలోపేతానికి, విజయానికి అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మీజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 28వ తేది నంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న మేమంతా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యువత తమ శక్తి సామర్థ్యాలను పార్టీ విజయానికి వినియోగించాలని అనేక మందిని పార్టీ వైపు ఆకర్షించి ఓటు బ్యాంక్ గా మలచాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి రానున్న ఎన్నికల సందర్భంగా విడుదల చేయనున్న మేనిఫెస్టోలో యువతకు తగిన అవకాశాలను, ప్రాధాన్యతను కల్పిస్తారని ఆకాంక్షించారు. పార్టీలో ఉత్సాహంగా పాల్గొనాలని, చివరి వరకు పోరాడం చేసి నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి విజయానికి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో శ్రీనాథ్, అక్రమ్, వినోద్, ఖాజ, సుధీర్, నాని, నాయాబ్, ఇర్ఫాన్, పవన్, గణేష్, మిత్రులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో... టిడిపి నుంచి వైసీపీలో చేరిన గిరిజన కుటుంబాలు

**ఆంధ్ర ప్రగతి/బనగానపల్లె మార్చి 21:** అవుకు పట్టణంలోని 30 గిరిజన కుటుంబాలు బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలో చేరారు. రసూల్ నాయక్ ,జనార్దన్ నాయక్ ,భీముడు నాయక్ వెంకటేష్ నాయక్, రాముడు నాయక్, ఎం రాముడు నాయక్, ఎం వెంకటేష్ నాయక్, ఎం లక్ష్మి దేవి బాయ్, ఎం లక్ష్మీబాయి, ఎం దేవి భాయి ,ఎన్ శంకరమ్మ భాయి ,లక్ష్మీబాయి,ఎన్ రమణి భాయి ,సోమ్లా భాయి ,దేవి భాయి నాగమ్మ భాయి, హుసెని భాయి,హుస్సేన్ నాయక్, వెంకటేశ్వర భాయి ,దాని భాయి, ఎస్ లక్ష్మీబాయి ,ముడావత్ దేవి భాయి ,వీ దేవి భాయి ,లక్ష్మీ భాయి,చక్రి భాయి ,లాల్కి భాయి, రాముడు నాయక్ లకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైయస్సార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, సింగనపల్లే పుల్లారెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని చెప్పారు. అంతే కాకుండా బనగానపల్లె నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందడం తో వాటికి ఆకర్షి తులై నేడు టిడిపి



పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలో చేయడం జరిగిందని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుంది చెప్పారు. మే 13 న జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# వాణిజ్య విభాగం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెస్ట్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి మరియు వి. దొరస్వామి రైల్వే సూపర్డెంట్ పాల్గొన్నారు. నంద్యాల రామకృష్ణ కాలేజీ లో వాణిజ్య విభాగం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెస్ట్. శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి మరియు వి. దొరస్వామి రైల్వే సూపర్డెంట్ ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థనా గీతం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. అందిస్తున్న కోర్సులతో విద్యార్థులను మంచి బ్యాంక్, సీఏ ఉద్యోగులుగా తీర్చిదిద్దేందుకు యాజమాన్యం, అధ్యాపకులు తమ వంతు కృషి చేస్తున్నారని, నూతన టెక్నాలజీలు, ట్రెండింగ్ గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు వాణిజ్య రంగంలో మార్పులు. ఇ-కామర్స్, ఇ-బ్యాంకింగ్, ఆన్లైన్ బ్యాంకింగ్ మరియు జిఎస్టి వంటి వాణిజ్యంలో వివిధ రంగాలను ఆయన వివరించారు, సంబంధించి తగినంత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాలలో వాణిజ్య విభాగం విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వివిధ వేదికలను



కల్పిస్తుందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఉత్తమ వృత్తిని సాధించడంలో తమను తాము మార్చుకోవాల్సిన కొత్త ట్రెండ్‌లు మరియు కామర్స్‌లోని కోర్సుల గురించి ఆయన తన ప్రసంగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి. దొరస్వామి రైల్వే సూపర్డెంట్ వృత్తిలో వృద్ధి సాధించడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. ప్రతి వ్యక్తికి ఒకే మెదడు ఉంటుంది, కానీ తన మెదడుకు శిక్షణ ఇవ్వడం ద్వారా మాత్రమే అద్భుతాలు చేయగలనని అతను చెప్పాడు. అతను విద్యార్థులకు పరీక్షలలో ఎలా బాగా ఏకాగ్రత పెట్టాలనే సూచనతో తన ప్రసంగాన్ని పొడిగించాడు. ప్రస్తుతం వాణిజ్య విద్యార్థులకు మార్కెట్‌లో ఉన్న అవకాశాలు, ఉన్నత విద్య మరియు దేశంలో మరియు వెలుపల ఉన్న వివిధ అవకాశాలను ఆయన వివరించారు. కన్వీనర్ డాక్టర్ డి పుల్లయ్య గారు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ యంగ్ కామర్స్ ఫెస్టును నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మరియు కర్నూలు జిల్లాలో ఉన్న ఎనిమిది కళాశాల నుంచి విద్యార్థిని /విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అనంతరం వాణిజ్య శాస్త్రానికి సంబంధించి క్విజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఆక్టివిటీస్ వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి వాల్డిక్షన్‌లో విజేతలకు గౌరవనీయులు డాక్టర్ జి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి , ప్రిన్సిపల్ సుబ్బయ్య కే.మహేశ్వర గుప్తా, రత్నారెడ్డి, ప్రసాద్ మరియు వాణిజ్య శాస్త్ర, మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాలలో టిడిపి - జనసేనతో.. బిజెపి పొత్తు లేనట్లేనా...?

**- తెలుగుదేశం నాయకుల తీరుపై అసంతృప్తి**
**- బిజెపి అధిష్టానానికి ఫిర్యాదు చేసిన అభిరుచి మధు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** రాష్ట్రంలో తెలుగుదేశం,జన సేన, బిజెపి తో పొత్తు కుదిరిన విషయం తెలిసిందే. చిలకలూరపేటలో తెలుగుదేశం,జన సేన సంయుక్తంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరై రాష్ట్రంలో బిజెపి పొత్తు తో కలిసిన అభ్యర్థులను అందరినీ గెలిపించాలని కోరిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో పొత్తు లో తెలుగుదేశం అభ్యర్థులకు టికెట్టు లభించిన ప్రాంతాల్లో జన సేన, బిజెపి మద్దతు ఇస్తూ,ప్రచారాల లో పాల్గొని గెలుపుకు సహకరిస్తున్నారు.అలాగే జన సేన, బిజెపి కి లభించిన స్థానాల్లో అందరూ కలసికట్టుగా ప్రచారాల పాల్గొంటున్నారు.నంద్యాలలో భిన్నంగా మారిపోయింది.పార్టీల అధినేతలు చెయ్యి,చెయ్యి కలుపుకున్నారు.నంద్యాలలో తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులను కలుపుకొని వెళ్ళే ఆలోచన కనిపించడం లేదు.మరో వైపు జన సేన పార్టీలో రెండువర్గాలు వున్నాయి.ఒక వర్గం విశ్వనాథ,రెండో వర్గం చందూ బ్రదర్స్.విశ్వనాథ్ వర్గానికి మాత్రమే పిలుపు వుండడంతో మరో వర్గం సైతం వారి అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లినట్లు సమాచారం.నంద్యాలలో ప్రధానంగా నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పార్టీని బలోపేతం చేయడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేసి రాష్ట్రంలో బిజెపి గ్రేడింగ్ లో మొదటి స్థానంలో వున్నారు. బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం అధిష్టానం దృష్టిలో పడ్డారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నంద్యాల లో రోడ్ షో తో పాటు కర్నూల్,నంద్యాల జిల్లాల బిజెపి కార్యకర్తలతో సమావేశం సూపర్, డూపర్ సక్సెస్ కు ప్రధాన కారణం అభిరుచి మదు అని అధిష్టానం గ్రహించింది. బిజెపి అధిష్టానం ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ బిజెపి చేపట్టిన కార్యక్రమాలు పల్లెకు పోదాం,పల్లె నిద్ర,ప్రజా పోరు యాత్ర లో తొమ్మిది రోజులు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి చేపట్టిన అభివృద్ధి పథకాలు వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులు మా నిధులు అని ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.నంద్యాల నాయకులపై విరుచుకుపడ్డారు.ఖర్చుకు వెనకాడకుండా కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ అధిష్టానం ఆదేశిస్తే అసెంబ్లీ,పార్లమెంట్ కి పోటీ కి సిద్ధమయ్యారు.పార్టీలతో పొత్తు లేకపోతే అధిష్టానం ఆదేశిస్తే అసెంబ్లీ, పార్లమెంట్ కు పోటీకి సిద్ధమయ్యారు.ఈ తరుణంలో తెలుగుదేశం,జన సేన, బిజెపి పొత్తు ఖారారు కావడంతో బిజెపి అధిష్టానం చెప్పిన విధంగా అభిరుచి మదు గీత దాటలేదు.అన్నిటికీ ఓర్పుతో ఉన్నా పొత్తు కుదిరినా నంద్యాల తెలుగుదేశం నాయకుల తీరు విస్మయాన్ని కల్గించింది.పొత్తులు కుదిరినా కేవలం తెలుగుదేశం,జన సేన పేర్లు ప్రస్తావిస్తూ సమావేశాల్లో పేర్కొనడం బిజెపి నేతలకు భాద కల్గించింది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో బ్యానర్లపై తెలుగుదేశం,జన సేన, బిజెపి సింబల్స్ తో పాటు నేతల ఫోటోలు వుంటున్నాయి.నంద్యాలలో విరుద్ధంగా తెలుగుదేశం,జన సేన గుర్తులు,వారి నాయకుల ఫోటోలు మాత్రమే వుండటాన్ని అభిరుచి మదు గ్రహించారు.నంద్యాల బిజెపి లో ఎందరో సీనియర్ నాయకులు వున్నారు,ఒక్కరికీ కూడా ప్రచారంలో పాల్గొనాలని పిలుపు లేదు. బిజెపి కి అంతర్భాగమైన 11సంఘాలు వున్నా వారికి కూడా పిలుపు లేదు. మార్వాడిల ఓట్లు కూడా కీలకంగా మారనున్నాయి.మైనార్టీలు అధికంగా వున్న ప్రాంతం కావడంతో బిజెపి తో కలిసి ప్రచారంలో పాల్గొంటే ఇబ్బందులు తలెత్తుతాయి అని తెలుగుదేశం పార్టీ నేతలు భావించడంతో బిజెపి నీ దూరం




పెట్టారని తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే ఎదురుచూడకుండా,పిలువని పేరంటానికి వెళ్లకుండా బిజెపి అధిష్టానానికి నంద్యాల లో తెలుగుదేశం పార్టీ నాయకుల తీరును వివరిస్తూ నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అధిష్టానానికి పిర్యాదు చేసినట్లు కె.ఎస్.కె.న్యూస్.కు ఫోన్ ద్వారా తెలియజేశారు. బిజెపి అధిష్టానం సీరియస్ గా తీసుకుంటుందో,లైట్ గా తీసుకుంటుందో వేచి చూద్దాం.

## వెలుగోడులో వైసిపి భారీ షాక్.. టిడిపిలో చేరిన 80 కుటుంబాలు




**ఆంధ్ర ప్రగతి/వెలుగోడు మార్చి 21:** శ్రీశైలం నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. గురువారం వెలుగోడు పట్టణం పాత తెలుగు పేట కాలానికి చెందిన 80 కుటుంబాలు తెలుగు పెద్ద శేషన్న, తెలుగు తిమ్మయ్య, మాజీ ఎంపిటిసి రమణ, మాజీ ఎంపిటిసి భద్రుడు,తెలుగు శ్రీనివాసులు, తెలుగు గోవిందు, వి.శ్రీను, గట్టప్పగారి వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీసీల అభ్యున్నతికి పాటు పడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, టిడిపి తోనే బీసీల సంక్షేమం సాధ్యమని విశ్వసించి టిడిపిలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## హరినాథ్ సీడ్ కంపెనీ, పొలంలో విడిచిన కెమికల్ వాటర్

**- నంద్యాలలో పొల్యూషన్ బోర్డు అధికారుల దాడులు**
**- హరనాథ్ క్రాప్‌జెనెటిక్స్ యూనిట్‌కి నోటిసులు**







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 21:** పట్టణంలోని అయ్యలూరు మెట్ట సమీపంలోని హరనాథ్ క్రాప్‌జెనెటిక్స్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ మీద గురువారం పొల్యూషన్ బోర్డు అధికారులు మునిప్రసాద్, గణేష్‌లు దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. విత్తన ప్రాసెసింగ్‌లో వచ్చే కెమికల్ వాటర్‌ను విత్తన సెంటర్ వెనుక భాగంలోని పోలాలలో డంపింగ్ చేస్తున్నారని ఫిర్యాదు మేరకు తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం కెమికల్ వాటర్ విడిచిన పొలాలను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. స్థల యజమానులతో నిబంధనల మేరకు యజమాని నాగేశ్వరరెడ్డి మీద చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కూడా ఈ ప్రాసెసింగ్ యూనిట్ యజమానిపై ఫిర్యాదు రాగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా సెంటర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా పదహారు రోజుల పండగ

**ఆంధ్ర ప్రగతి/మహానంది మార్చి 21:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 23వ తేదీన 16 రోజుల పండగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వేద పండితులు రవిశంకర అవధాని గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవ దీక్షా, విసర్జన,అంకుర విసర్జన,రథాంగ దేవతల ఉద్వాసన కార్యక్రమాలు శనివారం పగలు 12.00 గంటలకు వైభవంగా నిర్వహిస్తున్నారని,భక్తులు విరివిగా పాల్గొని శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వరుల అనుగ్రహం పొందగలరని వారు కోరారు.

